# ఇన్‌ఫార్మల్ నోట్

తేది. 04.04.2018.

## రోడ్డు ప్రమాదంలో బ్రెయిన్ డెడ్ అయిన తేజస్విని కుటుంబాన్ని పరామర్శించి, స్థైర్యం నింపిన నగర పోలీస్ కమీషనర్ గారు

గుణదలకు చెందిన చిన్నాబత్తిన మైత్రి తేజస్విని (27) చెన్నైలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తు కొద్ది రోజుల క్రితం తన కుటుంబ సభ్యులను చూసేందుకు విజయవాడ వచ్చినది. ది. 04. 04. 2018వ తేది రాత్రి తన సోదరుడు చిన్నాబత్తిన మైఖేల్ రవి తేజ(24)తో కలిసి బైక్‌పై బీసెంట్‌రోడ్డు వెళ్ళి షాపింగ్ చేసుకుని తిరిగి ఇంటికి వస్తూ ఏలూరు రోడ్డు గోరీలదొడ్డి దగ్గర రోడ్డు ప్రమాదానికి గురవ్వడం జరిగింది.

రోడ్డు ప్రమాదంలో బ్రెయిన్‌డెడ్ అయిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని తేజస్విని కుటుంబ సభ్యులను ది. 5. 4. 18న విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి. గౌతం సవాంగ్ ఐపిఎస్ గారు పరామర్శించి వారికి స్థైర్యం చెప్పడంతో పాటు తేజస్విని అవయవాలు దానం చేసేందుకు అంగీకరించి మంచినిర్ణయం తీసుకున్నందుకు వారిని అభినందించడం జరిగింది.

సూర్యారావుపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో మెట్రో సూపర్ స్పెషాలిటీ హాస్పటల్‌ను సందర్శించిన నగర పోలీస్ కమీషనర్ గారు విషాదంలో ఉన్న తేజస్విని కుటుంబ సభ్యులను పలకరించి, వారికి ఆత్మస్థైర్యం చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా నగర పోలీస్ శాఖ తేజస్విని కుటుంబానికి కావలసిన సహాయ, సహకారాలు అందించి అండగా నిలుస్తుందని బరోసాను ఇచ్చారు. తేజస్విని రోడ్డు ప్రమాదానికి గురికావడానికి పోలీసుశాఖ చెందిన ఒక వ్యక్తి కావడం చింతిస్తున్నామని అంతే కాకుండా ప్రమాదానికి కారణమైన ఏ. ఆర్. కానిస్టేబుల్ పై శాఖపరమైన గట్టి చర్యలు తీసుకోవడమే కాకుండా కేసు నమోదు చేసి అరెస్టుచేసి రిమాండ్‌కు పంపామని తెలియజేయడమైనది.

తేజస్విని కుటుంబసభ్యులు అత్యంత ధు:ఖంలో ఉండికూడా తమ కుమార్తె అవయవాలను ఇచ్చి నలుగురికి ప్రాణాదానం చేసినందుకు పోలీసుకమీషనర్ గారు వారి కుటుంబ సభ్యులకు మనస్ఫూర్తిగా అభినందించినారు.

తేజస్విని అవయవాలు దానంపై అవగాహన కల్పిస్తు మమ్మల్ని ఉత్తేజ పరిచేదని కుటుంబసభ్యుల ద్వారా తెలుసుకుని పోలీస్ కమీషనర్ గారు ఆమె సామాజక స్పృహని మానవియ ఆలోచనలకు ఒకింత ఉద్వేగానికి లోనైనారు. ఆమె కుటుంబ సభ్యులను అభినందిస్తు వారికి ఎటువంటి సహాయం కావాలన్నా వారికి అదిస్తామని వారికి భరోసా ఇచ్చారు.

--- xx ---